క్లుప్తంగా

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



మాట్లాడుతున్న కమిషనర్ ఎండీ అయాజ్

జమ్మికుంట: మహిళా సంఘాల్లోని సభ్యులు ఆర్థికంగా ఎదిగేలా ఆర్పీలు కృషి చేయాలని, మెప్మా చేయూతనిస్తుందని మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఆర్పీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సభ్యులు ఏదైనా పనిలో నిమగ్నమయ్యే విధంగా అవకాశం కల్పించాలని, రానున్న రోజుల్లో దోబీ, వాటర్ ప్లాంట్ వంటి కొత్త యూనిట్ల ఏర్పాటు చేస్తామన్నారు. అంతేకాకుండా చెత్తతో హోం కంపోస్టు తయారీకి ప్రతి ఆర్పీ ప్రణాళిక చేసుకోవాలన్నారు. ఆర్థిక లోన్లు, జీరో ప్లాస్టిక్ వైపు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మెప్మా ఏడీ ఎంసీ మల్లీశ్వరి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, సీఆర్ ఆర్పీలు జ్యోతి, మంజుల, టీఎల్ఎఫ్ ఆర్పీ సరళ, ఆర్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

మానకొండూర్: ఉద్యానపంటల సాగుకు ప్రభుత్వం ఇచ్చే రాయితీ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖ అధికారి కమలాకర్ రైతులను కోరారు. మానకొండూర్ రైతు వేదికలో వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కేవీకే శాస్త్రవేత్త వేణుగోపాల్ పూల సాగు వివరించారు. కార్యక్రమంలో మండల ఏవో శ్రీనివాస్‌రెడ్డి, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న ఇన్‌చార్జి మంద రాజు

హుజూరాబాద్: ప్రతి గ్రామంలో 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం సందర్భంగా జెండా ఎగరేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి మంద రాజు మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలోమాట్లాడారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పోరాటం ఫలితంగా మాదిగలకు అద్భుతమైన ఫలాలు అందాయని, ఆవిర్భావ దినోత్సవం రోజున మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించాలన్నారు. సమావేశంలో నాయకులు తునికి వసంత్, కలవాల మల్లయ్య, అశోక్,ఎర్ర ఆదిత్య, రొంటాల రాజ్‌కుమార్, మొలుగు ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న బ్యాంక్ మేనేజర్

చొప్పదండి: రోజురోజుకు సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో రైతులు బ్యాంకు ఖాతాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని లీడ్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు అన్నారు. మండలంలోని ఆర్నకొండ పీఏసీఎస్ ఆవరణలో మంగళవారం రైతులకు ఫైనాన్సియల్ ఇన్‌క్లైజన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి రైతు జన్‌ధన్ యోజన ఖాతాలకు అర్హులని, పీఎం జీవన్ జ్యోతి భీమా యోజన, పీఎం సురక్ష భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు పొదుపు అలవాటు చేసుకోవాలని, తీసుకున్న అప్పులు సకాలంలో చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ మనోజ్ కుమార్, సీఈవో చీకటి కుమార స్వామి, శ్రీకాంత్, అనిల్ కుమార్, ఆనంద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్యశిబిరాలను వినియోగించుకోవాలి

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని వివిధ గ్రామాల్లో 3వ తేదీ నుంచి 7వ తేదీ వరకు ఉచిత నేత్ర వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని జయన్న ఫౌండేషన్ చైర్మన్ గుడిపాటి జయపాల్‌రెడ్డి తెలిపారు. శంకర కంటి ఆసుపత్రి జిల్లా అంధత్వ నివారణ సంస్థ జయన్న ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జూపాక, సిర్సపల్లి, పోతిరెడ్డిపేట, చెల్పూర్‌లో వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు.

గన్నేరువరం: మండలకేంద్రంలో రేకుర్తి కంటి ఆసుపత్రి వైస్ చైర్మన్ లయన్ చిదురు సురేశ్ సహకారంతో లయన్స్ క్లబ్ గన్నేరువరం ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఆపరేషన్ అవసరం ఉన్నవారిని రేకుర్తి ఆసుపత్రికి బస్సులో తరలించామని క్లబ్ సభ్యులు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి వెంకట్‌రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొలుపుల మోహన్, బొడ్డు సునిల్, గంప వెంకన్న, మాధవరావు, బూర శ్రీనివాస్, తెల్ల భాస్కర్, జీల ఎల్లయ్య, ఆర్ఎంపీ డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



గాలివానకు కొట్టుకుపోయిన వైకుంఠధామం గదుల పైకప్పు

శంకరపట్నం: మండలంలోని తాడికల్ గ్రామంలో వైకుంఠ ధామం గదుల పైకప్పు ఇటీవల గాలివానకు లేచి కిందపడింది. గ్రామానికి చెందినవారు ఎవరైనా చనిపోతే వర్షాకాలంలో దహనసంస్కారాలు నిర్వహించేందుకు మృతుల బంధువులు, కుటుంబసభ్యులు గదుల పైకప్పు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పైకప్పు వేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



వన్ వే తిప్పలు

శంకరపట్నం: కరీంనగర్– వరంగల్ రోడ్డు విస్తరణలో భాగంగా అక్కడక్కడా ఫ్లై ఓవర్ పనులు పూర్తి కాకపోవడంతో వన్‌వేలో ప్రయాణం చేయడానికి వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. మండలంలోని తాడికల్, మొలంగూర్‌క్రాస్, కొత్తగట్టు, పెద్దగుట్ట వద్ద వన్ వేతో వాహనాలు బారులుతీరుతున్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు పనులు పూర్తి చేయించాలనికోరుతున్నారు.



రామడుగు: మండలంలోని వెదిర గ్రామం నుంచి వెలిచాల వెళ్లే రోడ్డు పక్కన ముళ్లపొదలతో ఇబ్బందిపడుతున్నామని రైతులు వాపోతున్నారు. ముళ్లపొదలు రోడ్డును కమ్మేస్తుండడంతో పంట పొలాల వద్దకు వెళ్లలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణం స్పందించి ముళ్లచెట్లను తొలగించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
రాజేశ్వరి, ఎంపీడీవో, రామడుగు, సెల్ నంబర్: 9640333888

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

కన్నాపూర్‌లో సివిల్ రైట్స్ డే

శంకరపట్నం: మండలంలోని కన్నాపూర్ ఎస్సీ కాలనీలో మంగళవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం పౌరహక్కుల దినోత్సవం ఏర్పాటు చేయగా సమాచారం ఇవ్వలేదని దళితసంఘాల నాయకులు సమావేశాన్ని బహిష్కరించిన విషయం తెలిసిందే. తహసీల్దార్ సురేఖ ఎస్సీకాలనీలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించి సహఫంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణప్రసాద్, ఎంపీవో ప్రభాకర్, ఏవో వెంకటేశ్, సూపరింటెండెంట్ రాఘవేందర్‌రెడ్డి, ఆర్ఐ ప్రత్యూష, వైద్యాధికారి శ్రావణ్, పశువైద్యాధికారి మాదవరావు, ఏఎస్సై సుధాకర్, మాజీ వైస్ ఎంపీపీ ఎల్లారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరమణరెడ్డి, అంబేడ్కర్ సంఘం మండల అధ్యక్షుడు సతీష్, కనకం శంకర్, బొజ్జ రవి, భాస్కర్, కిష్టయ్య, ఓదెలు పాల్గొన్నారు.



ఎస్సీకాలనీలో మాట్లాడుతున్న అధికారులు

ఆలయానికి విరాళం



విరాళం అందజేస్తున్న రాఘురాంరెడ్డితిరుమలు

గన్నేరువరం: మండలంలోని ఖాసీంపేట శ్రీమాన సాదేవి ఆలయానికి చొక్కారావుపల్లెకు చెందిన అడ్డిక రాఘురాంరెడ్డితిరుమలు మంగళవారం తులం బంగారం విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డి, మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, దుర్గయ్య, ఎల్లయ్య, లక్ష్మన్, చంద్రారెడ్డి, గోపాల్‌రెడ్డి, రాంరెడ్డి, లచ్చిరెడ్డి, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బడిబాటలో 268 మంది విద్యార్థుల చేరిక

చిగురుమామిడి: మండలంలోని ఆయా గ్రామాల్లో బడిబాట కార్యక్రమం ద్వారా 268 విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని మంగళవారం మండల విద్యాధికారి పావని తెలిపారు. జూన్ ఆరో తేదీ నుంచి 19వ తేదీ వరకు బడిబాట నిర్వహించామన్నారు. గతేడాది కంటే ప్రస్తుతం విద్యార్థులకు సంఖ్య పెరిగిందని, ప్రభుత్వం మంజూరు చేసిన పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్, రెండు జతల యూనిఫాం, షూ, పంపిణీ చేశామన్నారు. అలాగే పిల్లలకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్నామని చెప్పారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని తగిన సూచనలు చేశామన్నారు. పదో తరగతి ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించామన్నారు.



ఉల్లంపల్లిలో నిర్వహించిన బడిబాటలో ఎంఈవో పావని

దరఖాస్తుల పరిశీలన

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని రాంపూర్, రంగాపూర్ గ్రామాల్లో మంగళవారం ఆర్ఐ శేఖర్ భూ భారతి దరఖాస్తులను పరిశీలించారు. అర్జీదారుల నుంచి వివరాలను నమోదు చేసుకున్నారు. దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిశీలించిన అనంతరం తహసీల్దార్‌కు అందజేస్తామని తెలిపారు.

సర్టిఫికెట్లు జారీ చేయాలి

శంకరపట్నం: పంబాల కులం సర్టిఫికెట్లు జారీ చేయాలని మండలంలోని తాడికల్ గ్రామానికి చెందిన రిటైర్డ్ జైలర్ కొరిమి నర్సింహాస్వామి కలెక్టర్‌ను కోరారు. ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్లు ప్రకటించినందున తహసీల్దార్ పంబాల కులం విద్యార్థులకు సర్టిఫికెట్లు జారీ చేయడం లేదని, ప్రభుత్వం ప్రకటించిన విధంగా సర్టిఫికెట్లు జారీ చేయాలని కలెక్టర్‌ను కోరినట్లు నర్సింహాస్వామి తెలిపారు.

గ్రామాల్లో విరివిగా మొక్కలు నాటాలి

హుజూరాబాద్‌రూరల్: గ్రామాల్లో విరివిగా మొక్కలు నాటాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఉప్పుల శ్రీధర్ అన్నారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో హుజూరాబాద్, సైదాపూర్, శంకరపట్నం మండలాలలకు చెందిన ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఎండిపోయిన మొక్కల స్థానంలో, రోడ్లకు ఇరువైపులా, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో ప్రజలు పాల్గొనేలా చూడాలని, హార్టికల్చర్ ద్వారా రైతులకు పండ్ల మొక్కలు అందజేయాలన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో సహాయ గ్రామీణ అభివృద్ధి అధికారి కృష్ణ, ప్లాంటేషన్ సూపర్‌వైజర్ సత్యనారాయణ, ఎంపీడీవోలు సునీత, యాదగిరి, కృష్ణప్రసాద్, మండల పంచాయతీ అధికారులు సతీషావు, ఒసిరుద్దీన్, ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శులు, ఏపీవోలు, ఈసీలు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న అధికారి ఉప్పుల శ్రీధర్

పట్టా రద్దు చేయాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

శంకరపట్నం: కంటికి రెప్పలా చూసుకుంటానని భూమి పట్టా చేసుకున్న బంధువు పట్టించుకోడం లేదని పట్టా రద్దు చేయాలని మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన వృద్ధురాలు చింతిరెడ్డి శాంతమ్మ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసింది. మోసపూరితంగా సంతోష్‌రెడ్డి అనే వ్యక్తి భూమి పట్టా చేసుకున్నాడని మంగళవారం విలేకరుల ముందు గోడువెల్లబోసుకుంది. చింతిరెడ్డి పుల్లారెడ్డి–శాంతమ్మకు సంతానం లేకపోవడంతో బంధువు గూడెపు వీరారెడ్డి కుమారుడు సంతోష్‌రెడ్డి తమ పేరిట ఉన్న ఏడు ఎకరాల వ్యవసాయభూమి రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని శాంతమ్మ ఫిర్యాదులో పేర్కొంది. పుల్లారెడ్డి కొన్నేళ్ల క్రితం చనిపోగా శాంతమ్మ ఒంటరిగా ఉంటోంది. తన పేరిట పట్టా చేయాలని కలెక్టర్‌ను కోరింది.

సంక్షేమ పథకం పొందితే సస్పెండ్ చేస్తారా?

మానకొండూర్: కాంగ్రెస్ ప్రభుత్వంలో 270 మంది బీఆర్ఎస్ నాయకుల సతీమణులు సంక్షేమ పథకాలు పొందారని, వారందరిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా అంటూ బీఆర్ఎస్ కొండపల్కల గ్రామ అధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌లో 2006 నుంచి పనిచేస్తున్నా ఒక్క పథకం ద్వారా లబ్ధి పొందలేదని, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఫొటో గ్రాఫర్‌గా పనిచేసినా నయా పైసా ఆశించలేదని, భార్య పేరు మీద ఇందిరమ్మ ఇళ్లు వచ్చినందుకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు ఇటీవల కృతజ్ఞతలు తెలిపానని, బీఆర్ఎస్ చెప్పకుండానే పార్టీ నుంచి సస్పెండ్ చేసిందని, అలాగైతే రైతుభరోసా పొందుతున్న వారిని కూడా సస్పెండ్ చేస్తారా అంటూ ప్రశ్నించారు.

మహిళలు విద్యావంతులుకావాలి

రామడుగు: మహిళలను విద్యావంతులుగా చేసేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని ఎంపీడీవో రాజేశ్వరి అన్నారు. మండల కేంద్రంలోని ఐకేపీ కేంద్రంలో మంగళవారం స్వయం సహాయక సంఘాలలోని మహిళలను విద్యావంతులుగా చేసేందుకు చేపట్టాల్సిన ప్రణాళికపై సీసీలు, వీవోఏలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో చేర్పించేందుకు చేపట్టాల్సిన అంశాలపై చర్చించారు. ఎంఈవో వేణుకుమార్, ఏపీఎం ప్రభాకర్, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ రంగనాథ్ శర్మ, సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

చిగురుమామిడి: మండలంలోని స్వశక్తి సంఘాల మహిళలు చదువు నేర్చుకోవాలని ఎంపీడీవో బాసం మధుసూదన్, ఎంఈఓ పావని కోరారు. మంగళవారం మండలపరిషత్ కార్యాలయంలో వీఓ సంఘాల మహిళలు, ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలు, సీసీలతో అవగాహన సమావేశం నిర్వహించారు. ప్రతి సంఘంలోని మహిళ వివరాలు తమ వద్ద ఉన్నాయని, ఓపెన్ టెన్త్, ఇంటర్ చదవడానికి ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎం మట్టెల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు టీకాలు



ఇందుర్తిలో టీకాలు వేస్తున్న పశువైద్య సిబ్బంది

చిగురుమామిడి: మండలంలోని గ్రామాల్లో సీజనల్ వ్యాధుల బారినపడకుండా ముందస్తుగా గాలికుంటు వ్యాధినివారణ టీకాలు వేశామని ఇందుర్తి పశువైద్యాధికారి సాంబశివరావు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఇందుర్తి, చిగురుమామిడి పశువైద్యశాలల పరిధిలోని గ్రామాలతో పాటు రేకొండ, బొమ్మనపల్లి పశువైద్య ఉపకేంద్రాల్లో 6250 పశువులకు టీకాలను వేశామన్నారు. ఏప్రిల్ 15వ తేదీ నుంచి మే 14వ తేదీ వరకు నెలరోజుల పాటు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేశామన్నారు. పాడిరైతులు పశువులను ఎప్పటికప్పుడు పరీక్షించుకోవాలని, ముందస్తు వైద్యం చేయిస్తే నష్టం జరగకుండా ఉంటుందన్నారు.

జాతీయ వైద్యుల దినోత్సవం



చొప్పదండి: సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

చొప్పదండి: వైద్యులు నిరుపేదల విషయంలో మానవతా దృక్పథంతో వైద్యం చేయాలని చొప్పదండి లయన్స్ క్లబ్ చైర్మన్ తొడుపునూరి సత్యనారాయణ కోరారు. మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని వైద్యులను సన్మానించారు. తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి కీర్తన, కొల్లూరి జితేందర్, సిరిపురం రాజు, పిట్టల వెంకటేశ్, చింతల రవి, కొల్లూరి ఆనందం, వల్లాల క్రిష్ణహరి పాల్గొన్నారు.

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేటలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే, పోస్టల్స్ డే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రాంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గోపాల్‌రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు గ్రీష్మణ్య, అరుణ, మౌనిక, బీపీఎం శ్రీనివాస్, పోస్టుమాన్ శేఖర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు పి. మోహన్, గోలి మధుసూదన్‌రెడ్డి, కర్ర శ్యాంసుందర్‌రెడ్డి, వెంకటరమణ, చాడ దామోదర్‌రెడ్డి, రాజిరెడ్డి, అనంతరెడ్డి, సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, మల్లారెడ్డి, రాజిరెడ్డి, వీరారెడ్డి పాల్గొన్నారు.



రామడుగు: గోపాల్‌రావుపేటలో...

ఆలయాల సందర్శనకు ప్రత్యేక బస్సు సర్వీసు

హుజూరాబాద్: ప్రసిద్ధ మేడారం, రామప్ప, మల్లూరు నరసింహస్వామి ఆలయాలతో పాటు టూరిజం స్పాట్ లక్నవరం ప్రాంతాలకు హుజూరాబాద్ ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సు సర్వీసు 6న ప్రారంభమవుతుందని డిపో మేనేజర్ రవీంద్రనాథ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. చార్జీ పెద్దలకు రూ.800, పిల్లలకు రూ.500 ఉంటుందని, అడ్వాన్స్ బుకింగ్‌కు 9959225924, 9704833971, 9247159535, 9177324963 నంబర్లను సంప్రదించాలన్నారు.

ప్రజాభవన్‌లో ఫిర్యాదు

జమ్మికుంట: కరీంనగర్ కలెక్టర్ కార్యాలయం, క్యాంప్ ఆఫీస్‌లో సీసీలు ఏళ్లుగా కొనసాగుతున్నారనే విషయంపై హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో జమ్మికుంట పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త సిలువేరు శ్రీకాంత్ మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా 20 ఏళ్ళుగా సిసిలు బదిలీ లేకుండా ఒకే చోట విధుల నిర్వహణ చేస్తున్నవారిని బదిలీ చేయాలని, , ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ విచారణ చేసి చర్యలు తీసుకోవాలని, ప్రజలకు న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

నియామకం

జమ్మికుంటరూరల్: జన సమితి పార్టీ జమ్మికుంట మండల అధ్యక్షుడిగా పల్లెర్ల శ్రీనివాస్‌ను నియమిస్తూ జిల్లా కన్వీనర్ మోరె గణేష్ మంగళవారం నియామకపత్రం అందజేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ ఆదేశాల మేరకు సహకరించిన రాష్ట్ర కార్యదర్శి ముక్కెర రాజు, అరికిల్ల స్రవంతి, జిల్లా అధ్యక్షుడు గణేశ్‌కు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రజా సమస్యలపై ఉద్యమిస్తానని శ్రీనివాస్ పేర్కొన్నారు.

సార్వత్రిక సమ్మె విజయవంతం చేయండి

చొప్పదండి: దేశ వ్యాప్తంగా జూలై 9న నిర్వహించే సమ్మెను విజయవంతం చేయాలని మున్సిపల్ కార్మికులు కోరారు. ఈమేరకు మంగళవారం మున్సిపల్ కార్మికులు కమిషనర్ నాగరాజుకు సమ్మె నోటీసు అందించారు. నాలుగు లేబర్‌కోడ్‌లను తక్షణం రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు చేయాలని డిమాండ్‌తో సమ్మెలో పాల్గొంటున్నామని తెలిపారు. కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, కార్మికులకు మద్దతు ఇవ్వాలని కోరారు.

హుజూరాబాద్: సార్వత్రిక సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేశ్ కోరారు. మంగళవారం మున్సిపల్ పార్క్ సమీపంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్, ఆశ వర్కర్స్ యూనియన్, హమాలీ వర్కర్స్ యూనియన్ సభ్యులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పాత కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ అమలుకు తీవ్రంగా ప్రయత్నిస్తుందని, కోడ్స్ అమలైతే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుందన్నారు. సమావేశంలో నాయకులు ముకుందరెడ్డి, రాజేశం, శంకర్,కదిరే రమేష్, తిరుపతి, అజ్జు తదితరులు ఉన్నారు.



చొప్పదండి: సమ్మె నోటీస్ అందిస్తున్న కార్మికులు

జమ్మికుంట: సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు గిట్ల ముకుందరెడ్డి పిలుపు నిచ్చారు. పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో బాజారు, ట్రాన్స్‌పోర్టు వర్కర్స్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేసేందుకుకేంద్రం ప్రయత్నిస్తుందన్నారు. సమ్మె హక్కు, ఉద్యోగ, ఉపాధి భద్రత కోల్పోతామన్నారు. పెద్ద మొత్తంలో కార్మికులు హాజరై సత్తాచాటాలని కోరారు. జిల్లా కార్యదర్శి రమేష్, జిల్లా కోశాధికారి రాజేశం, జిల్లా సహాయ కార్యదర్శి శంకర్ తదితరులుపాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన



మాట్లాడుతున్న శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు

చొప్పదండి: సమగ్ర శిక్ష ఉద్యోగులు, ప్రభుత్వానికి మధ్య జరిగిన సమ్మె కాలపు ఒప్పందాలను వెంటనే అమలు చేయాలని ఉద్యోగులు కోరారు. మండలంలోని మానవ వనరుల కేంద్రంలో మంగళవారం భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. భద్రాద్రి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ రాజేశ్ మృతి చెందగా సంతాపం తెలిపారు. మృతుడికి రూ. 20 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, పే స్కేల్ అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం శ్రీనివాస్, బియ్యంకార్ శ్రీకాంత్, శ్రీనివాస్, పద్మ, గోపాల్, చంద్రశేఖర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ అందజేత



ప్రొసీడింగ్స్ అందిస్తున్న శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం జీపీలో మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్ ప్రొసీడింగ్స్ అందించారు. కార్యక్రమంలో కార్యదర్శి నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బస్వయ్య, తిరుపతి, హిసామొద్దీన్, సదానందం, శ్రీకాంత్, శ్రీనివాస్, ప్రవీణ్, షారుఖ్ తదితరులున్నారు.

పోస్టల్, రైతు దినోత్సవం



బాల్‌రెడ్డి, బాలయ్యను సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు

గన్నేరువరం: మండలకేంద్రంలో లయన్స్ క్లబ్ గన్నేరువరం ఆధ్వర్యంలో మంగళవారం పోస్టల్ డే, రైతు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టల్ ఉద్యోగి జాలి బాల్‌రెడ్డి, రైతు బొడ్డు బాలయ్యను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కొలుపుల మోహన్, జీల ఎల్లయ్య, తెల్ల భాస్కర్, బొడ్డు సునిల్, గంప వెంకన్న, బూర శ్రీనివాస్ పాల్గొన్నారు.

సన్మానం



సన్మానిస్తున్న ఆలయ చైర్మన్ రామారావు

ఇల్లందకుంట: ఇల్లందకుంట శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో అర్చకుడిగా పనిచేస్తున్న వానమామలై లోకాచార్యుడి ఉద్యోగ విరమణ కార్యక్రమం మంగళవారం దేవస్థాన కార్యనిర్వహణ అధికారి కె.సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవస్థాన కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు హాజరయ్యారు. లోకాచార్యుల దంపతులకు అర్చకులు శేషం వంశీధరాచార్యులు, మడికొండ నవీన్‌శర్మ వేదాశ్వీర్వచనం చేయగా రామారావు శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు రవికిరణ్, పరమేశ్వర్, శ్రీనివాస్, కిషన్‌రెడ్డి, రాజేందర్, చిరంజీవి, మల్లేష్, రాంరెడ్డి, మధుకర్‌రెడ్డి, నారాయణరెడ్డి, తిరుపతిరెడ్డి, నాగరాజు,గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.